www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 01 | సంచిక: 04 | మంగళవారం, 25 మార్చి, 2025 | ఎడిటర్: తుక్కోజు గణేష్ బాబు | పేజీలు: 04 | వెల: 3 రూ/-

## శవపరీక్ష.. ఓ శిక్ష

- పుట్టేడు దుఃఖంలోనూ తప్పని నిరీక్షణ
- జిల్లాలో సిర్పూర్(టీ), ఆసిఫాబాద్‌లోనే శవపరీక్ష కేంద్రాలు
- దూరభారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఏజెన్సీ ప్రాంత వాసులకు
- తప్పని ఇబ్బదులు..
- నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులే...
- వాంకిడి, కౌటాల, జైనూర్‌లో ఏర్పాటు చేయాలి



మెట్రో ప్రయాణికులకు

27 నుంచి 29 వరకు..

## ఫ్రీ ఎంట్రీ..!

- మనిషన్నాక కూసంత కళాపోషణుండాల్సిందే అనే డైలాగ్‌ను సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ మెట్రో..
- దేశం నలుమూలల నుంచి వచ్చే ప్రముఖ కళకారుల కళాఖండాలను వీక్షించే అవకాశాన్ని కల్పిస్తోంది.
- మూడు రోజుల పాటు అందులోనూ ఉచితంగానే ఎర్రమంజిల్‌లోని ప్రీమియా మాల్‌లో ఈ ఆర్ట్ ఫెస్ట్ నిర్వహించనుంది మెట్రో యాజమాన్యం.
- ఈ ఫెస్ట్‌కి ఎంట్రీ పూర్తిగా ఫ్రీ..!

# స్పీకర్ తేల్చాకే..!

- అప్పటిదాకా న్యాయస్థానాల జోక్యం కుదరదు
- ఇందుకు అనుగుణంగా అనేక తీర్పులున్నాయి
- అనర్హత కేసులో చట్టాన్ని పాటిస్తున్న స్పీకర్
- పిటిషనర్లే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారు
- స్పీకర్‌ను ఆశ్రయించిన వెంటనే కోర్టుకెక్కారు
- వారి స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టేయండి
- అసెంబ్లీ కార్యదర్శి కౌంటర్ దాఖలు
- అనర్హత పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ



న్యూఢిల్లీ:

పది మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపునకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదని, అనర్హత పిటిషన్లపై చట్టంలో పేర్కొన్న పద్ధతిని ఆయన అనుసరిస్తున్నారని శాసనసభ కార్యదర్శి సుప్రీంకోర్టుకు నివేదించారు. ఈ మేరకు సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ విషయంలో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌లలో పస లేదని, వాటిని తిరస్కరించాలని అభ్యర్థించారు. స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేశారనడానికి ఎలాంటి కారణాలు లేవని చెప్పారు. స్పీకర్‌కు పిటిషన్లు పెట్టుకున్న 20 రోజులకే బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారని ప్రస్తావించారు. స్పీకర్‌పై వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులోని క్లాజు 6 కింద స్పీకర్‌కు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునేందుకు పూర్తి అధికారాలున్నాయని పేర్కొన్నారు. పిటిషనర్లు తమ ఇష్టానుసారం చట్టాన్ని అన్వయించే ప్రయత్నాలు చేయడాన్ని గమనించాలని అసెంబ్లీ కార్యదర్శి కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశమై 15 నెలలు కూడా పూర్తి కాలేదని, అసెంబ్లీ పదవీకాలం ముగిసేలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోబోరన్న ఆరోపణల్లో పసలేదని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ గవాయి, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల స్పందించి, ఎప్పట్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారో చెప్పాలంటూ నోటీసులు పంపింది.

గదికి రమ్మంటే

## సరే అని చెప్పినా

- ఎంఎంటీఎస్ నుంచి కిందికి దూకి.. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని ఎస్పీ చందనా దీప్తి పరామర్శ
- బాధితురాలు లేడిస్ కంపార్ట్ మెంట్‌లోనే ఎక్కిందని.
- ఆమె ఎక్కిన సమయంలో మరో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారని
- మధ్యలో ఓ పురుషుడు కూడా ఎక్కినట్టు ఎస్పీ తెలిపారు
- ట్రైన్ ఘటనలో కీలక విషయాలు వెల్లడించిన ఎస్పీ

2లో



## హైదరాబాద్‌లో మరో దారుణం..!

- దస్తగిరి అనే ఎలక్ట్రీషియన్ ఓ మహిళను వేధింపులకు గురిచేయడంతో లాయర్ ఇజ్రాయిల్‌ను ఆశ్రయించింది.
- ఆగ్రహంతో.. నడిరోడ్డుపై కత్తితో పొడిచి లాయర్‌ను చంపాడు.
- నిందితున్ని అదుపులోకి తీసుకుని వివిధ కోణాల్లో విచారణ

2లో



## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. క్షమించండి

- 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచింది
- చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం
- మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారు
- 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం



# తెలంగాణకు అండగా నిలవండి



- ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా
- సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్
- ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి
- ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం
- క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లదే
- మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారు
- ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్

అభివృద్ధిలో భాగంగా.. చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోదీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోదీతో చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజేపీ నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది. హస్తిన పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని

# వారంలో విస్తరణ!



- రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం
- రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి
- పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!
- ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ
- ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు
- క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్
- లంబాడాల నుంచి ఒకరికి డిప్యూటీ స్పీకర్ అవకాశం

2లో

# కేసీఆర్ మాకొద్దు.. భర్తరఫ్ చేయండి!

**– సీఎం, గవర్నర్లకు గజ్వేల్ వాసుల వినతి**



సిద్దిపేట పవర్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు వ్యతిరేకంగా నియోజకవర్గ వాసులు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చి తమ నిరసన తెలిపారు. అసెంబ్లీకి రాని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి, గవర్నర్ లకు వినతి పత్రం అందించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు వ్యతిరేకంగా నియోజకవర్గ వాసులు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చి తమ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నేత నర్సారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గజ్వేల్ వాసులు, కాంగ్రెస్ శ్రేణులు సిద్దిపేట నుంచి పాదయాత్రగా హైదరాబాద్ చేరుకున్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. అసెంబ్లీకి రాని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతి పత్రం అందించారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ మండలాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అందరిని విస్మయానికి గురి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం వారంతా రాజ్ భవన్ కు బయలుదేరారు. కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని గవర్నర్ కు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల బీజేపీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు ఆఫీస్ కు టూ లెట్ బోర్డు తగిలించి.. వాంటెడ్ గజ్వేల్ ఎమ్మెల్యే..అంటూ తమ నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మొత్తం మీద కేసీఆర్ కు వ్యతిరేకంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేపట్టిన కార్యక్రమాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# మాజీ మంత్రి జ్ఞాపకార్థం చలివేంద్రం

**– చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**
**– మున్సిపల్ కమిషనర్ నాగేందర్**




సిద్దిపేట పవర్: చేర్యాల:వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ చుంచు నాగేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు లో మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి -రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డి ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రయాణికుల రద్దీ ఉంటుందని, వేసవికాలంలో ప్రయాణికులు దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తెలిపారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పది వారాలపాటు వైభవంగా..
# ముగిసిన కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలు



సిద్ధిపేట పవర్, మార్చి 24 : తెలంగాణ ప్రాంతంలో ప్రముఖ ఆలయాల్లో ఒక్కటైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు చివరి ఆదివారం సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమంతో ముగిసాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొమురవెల్లికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. పలు ఆలయాల్లో కేవలం వారం రోజుల్లో ముగిసే ఉత్సవాలు ఇక్కడ మాత్రం మూడు మాసాలపాటు సుదీర్ఘంగా సాగడం విశేషం. 10 ఆదివారాలపాటు నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంవత్సరం జనవరి మాసం రెండవ ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవంతో ప్రారంభమైన ఉత్సవాలు, సంక్రాంతి అనంతరం వచ్చిన మొదటి ఆదివారం నుండి 10వారాల పాటు అత్యంత వైభవంగా సాగాయి. స్వామి వారి కల్యాణం, పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో బుకింగ్, హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో పెరిగింది. అంతేకాకుండా వీఐపీల సంఖ్య గణనీయంగా పెరిగింది. స్వామి వారి కల్యాణోత్సవానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు హాజరై పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, గవర్నర్ దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలతోపాటు పలు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పలు జిల్లా కోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులు, అధికారులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చారు. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌లతోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన భక్తులతోపాటు మహారాష్ట్ర ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల నుండి ప్రజలు కొమురవెల్లికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ ఈవో కే రామాంజనేయులు, ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది శ్రమించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్,చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజుతో పాటు జిల్లాలోని పలువురు సీఐ, ఎస్సైలు, పీసీలు భక్తులకు ఇబ్బందుకు రాకుండా బందోబస్తు నిర్వహించారు.

# గంటలోనే ఎయిర్‌పోర్ట్‌కు



సిద్దిపేట, మార్చి 24, (సిద్దిపేట పవర్ ప్రతినిధి): తెలంగాణలో మరో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసే మామునూరు విమానాశ్రయం కొచ్చిన్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. ఆ దిశగా పనులు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ సుమారు 1000 ఎకరాల్లో నిర్మించబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికే దీనికి ప్రభుత్వం రూ.205 కోట్లను మంజూరు చేసింది. భవిష్యత్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రత్యామ్నాయంగా మామునూరు ఎయిర్‌పోర్ట్ నిలవనుంది.అయితే వరంగల్ నుంచి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మీదుగా ఒక జాతీయ రహదారి ఉంది. చేర్యాల మీదుగా మరొకటి ఉంది. ప్రస్తుతం ప్రయాణికులకు అనుకూలంగా ఉండే విధంగా.. ఈ రెండు రహదారుల విస్తరణ పనులు సాగుతున్నాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయితే.. దాని చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా.. అక్కడ నుంచి ఇంటర్ లింక్ రూపంలో ఉన్న జాతీయ రహదారుల వెంట అభివృద్ధి పరుగులు పెట్టనుంది. సిద్దిపేటకు కనెక్షన్ ఉన్న ఈ రహదారుల నిర్వహణ మరింత మెరుగుపడనుంది. రహదారి చుట్టుపక్కల భూములకు ధరలు పెరగనున్నాయి. అనేక వ్యాపార, వాణిజ్య పరిశ్రమలు రానున్నాయి.. పర్యాటకం అభివృద్ధి చెందనుంది.. దీంతో ఉపాధి అవకాశాలు కూడా మెరుగవ్వనున్నాయి.సిద్దిపేట జిల్లా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ 139 కిలోమీటర్ల దూరం ఉంది. అక్కడికి చేరుకోవడానికి 2 నుంచి 3 గంటల సమయం పడుతోంది. అదే సిద్దిపేట నుంచి మామునూరు వెళ్లేందుకు 89 కి.మీ మాత్రమే ఉంటుంది. ఈ రకంగా 50 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. గంటలోనే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవచ్చు. వరంగల్ జిల్లా కేంద్రం నుంచి ఏటా 50 వేలకు పైగా ప్రయాణికులు శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్తూ ఉంటారు. వరంగల్ లో నిర్మించబోతున్న మామునూరు ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అయితే సగానికి పైగా జనాలు ఇటువైపు నుంచే వెళ్లనున్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లా ప్రజలకు విమాన సేవలు అందుబాటులోకి రానున్నట్లు.. ఆర్అండ్‌బీ విశ్రాంత ఈఈ ముస్త్యాల బాలనర్సయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ విమాన సర్వీసులు ఇక్కడ నుంచి ప్రారంభం అయితే.. జిల్లా రూపు రేఖలు మారిపోతాయన్నారు.

ఇతర రాష్ట్రాలకు వెళ్లే మధ్యతరగతి వారు ఈ అవకాశాలను ఎక్కువగా వినియోగించుకుంటారన్నారు. సిద్దిపేట జిల్లాలోని వ్యాపారస్తులు మాట్లాడుతూ.. వరంగల్ సమీపంలో ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల.. ప్రయాణికులకు చక్కటి వెసులుబాటు కలగనుంది. వివిధ ప్రాంతాలకు, రాష్ట్రాలకు , విహార యాత్రలకు వెళ్లేవారికి ఇది ఎంతగానో సౌకర్యవంతంగా మారనుందన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో తాము ఎంతో సంతోషగా ఉన్నామన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్
# తోఫా బంద్ అయిపోయింది

**– హరీశ్‌రావు.**





సిద్దిపేట పవర్ ప్రతినిధి: తెలంగాణలో మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ఏం చేసిందో నాకంటే మీకే బాగా ఎక్కువ తెలుసని అన్నారు. రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు కేసీఆర్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న గత 12-13 ఏండ్లుగా ప్రతి ఏటా ఇక్కడ ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నానని చెప్పారు. మీకు, నాకు మధ్య ఉన్నది విడదీయరాని బంధమని వ్యాఖ్యానించారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లకు ఉన్న మైనారిటీ గుర్తింపు లేకుండా పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో హోంమంత్రిగా మైనారిటీ వర్గానికి చెందిన మహమూద్ అలీని కేసీఆర్ నియమించి గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులను నియమించినా అందులో మైనారిటీ మంత్రి ఉన్నారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా చోటు లేదని విమర్శించారు. మైనారిటీ వారు మంత్రిగా ఉండాలి కదా. ఆ ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలె అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ఎక్కడా గొడవలు లేవు, కానీ ఇవాళ చాలాచోట్ల గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల కోసం 3 వేల కోట్లు పెట్టింది. కానీ, వెయ్యి కోట్లు మాత్రమే విడుదల చేసిందని అన్నారు. అవి కూడా ఖర్చు చేయలేదు, దీనిపై నేను అసెంబ్లీలో ప్రశ్నించానని తెలిపారు. 40 ఏండ్ల నుంచి అడుగుతున్నా ఇక్కడ మదీనా మసీదు మరమ్మత్తులు చేయలేదని.. కేసీఆర్ హయాంలోనే పనులు చేపట్టారని గుర్తుచేశారు. స్థలం సరిపోకపోతే 10 కోట్ల రూపాయలతో సేకరించమని కేసీఆర్ చెప్పారని అన్నారు. 4 కోట్ల రూపాయలతో మదీనా ఫంక్షన్ హాల్ షాదీఖానా నిర్మాణం చేపట్టారని చెప్పారు. ప్రజ్ఞాపూర్, తూప్రాన్ తో పాటు, జిల్లాలో అంతటా ఖబరస్తాన్ పనులు చేపట్టారని అన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు.

# పంట కన్నా పక్షులే మిన్న



సిద్దిపేట, మార్చి 24, (సిద్దిపేట పవర్ ప్రతినిధి): అడగనిదే అమ్మ కుడా అన్నం పెట్టదంటారు. మనుషులైతే నోరు తెరిచి ఆకలని అడుగుతారు. మరి నోరులేని మూగ జీవాలు, పక్షుల పరిస్థితి ఏంటి..? వాటి ఆకలి బాధను తీర్చేదెవరు..? మనిషి హాయిగా బతకాలన్నా.. ప్రకృతి సమతౌల్యంగా ఉండాలన్నా పక్షులే కీలకం. అలాంటి పక్షులు ప్రస్తుతం నీరు, ఆహారం దొరక్క అల్లాడిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో తిండి దొరక్క మృత్యువాతపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఓ మహిళ ఆ పక్షుల ఆకలి బాధను అర్థం చేసుకుంది. 'తల్లి' తనంతో ఆలోచించి పక్షుల కోసం తాను సాగు చేసిన పంటనే త్యాగం చేసింది.వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన గొల్ల సునీతది నిరుపేద రైతు కుటుంబం. తమకున్న 28 గుంటల భూమిలోనే వ్యవసాయం చేస్తూ.. కూలీ పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషించుకునేది. 20 గుంటల విస్తీర్ణంలో శనగ పంటను వేసిన సునీత.. మిగిలిన 8 గుంటలలో నల్ల కుసుమ ( పొద్దు తిరుగుడు) పంటను సాగు చేశారు. అయితే నల్ల కుసుమ పంట చేతికి వచ్చే సమయానికి పిచ్చుకలు, పావురాలు, రామచిలుకలు తదితర పక్షులు వాటికి తింటూ ఆకలి తీర్చుకుంటుండాన్ని సునీత గమనించారు. నోరులేని పక్షుల ఆకలి బాధను ఓ 'తల్లి'గా అర్థం చేసుకున్నారు. పక్షులపై ఉన్న ప్రేమతో పంటను మొత్తం వాటికే వదిలేసింది.అసలే ఎండా కాలం తినటానికి గింజ కూడా దొరకని ఈ సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో రామచిలుకలు, వివిధ పక్షులు నల్ల కుసుమలను తింటూ ఆకలి తీర్చుకుంటున్నాయి. పొలం వద్ద బోర్లు ఉండగా.. ఆ నీటితో దాహాన్ని కూడా తీర్చుకుంటున్నాయి. ముందు పంటను కోయాలనుకున్నా.. పక్షుల ఆకలి బాధ అర్థం చేసుకొని వాటికే వదిలేసినట్లు సునీత వెల్లడించారు. వాటి ఆకలిని తీర్చటం నిజంగా సంతోషాన్ని కలిగించిందని ఆనంద వ్యక్తం చేశారు. తమ పొలం దట్టమైన చెట్లు ఉండడంతో ఇక్కడ సేద తీరుతూ.. నోరులేని ఆ పక్షులు ఆకలి, దప్పికలు తీర్చుకుంటున్నాయని అంటున్నారు.

నల్లకుసుల పంటతోపాటుగా.. శనగ పంట మధ్యలో వేసిన జొన్న పంటను కూడా వాటికే విదలేసినట్లు వెల్లడించారు. ఆమె మంచి నమస్సును గ్రామస్తులు సైతం కొనియాడుతున్నారు. తల్లి స్థానంలో ఉండి వాటి ఆకలి బాధను అర్థం చేసుకుందని ప్రశంసిస్తున్నారు. పక్షి ప్రేమికులు సైతం ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. నిజంగా ఆ తల్లిది గొప్పమనసని కొనియాడుతున్నారు.

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే



హైదరాబాద్, మార్చి 24, (సిద్దిపేట పవర్ ప్రతినిధి): హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# పారా క్రీడాలలో నేత్ర విద్యార్థుల ప్రతిభ




వరంగల్, మార్చి 24, (సిద్దిపేట పవర్ ప్రతినిధి):ఢిల్లీలో జరిగిన 2వ "ఖేలో ఇండియా-2025" పారా క్రీడలలో నేత్ర విద్యాలయం క్రీడాకారులు ఏడు పతకాలు దక్కించుకున్నారు.. ఢిల్లీ వేదికగా, జవహర్ లాలా నెహ్రూ స్టేడియంలో ఈ నెల 21 నుండి 23 వరకు "ఖేలో ఇండియా-2025" పారా గేమ్స్ నిర్వహించారు.. ఈ పోటీలలో త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న మన నేత్ర విద్యాలయం విద్యార్థులు వివిధ క్రీడా విభాగాలలో పోటీ పడ్డారు. ఈ పోటీలలో రెండు స్వర్ణాలు, అయిదు రజితాలతో మొత్తం ఏడు కైవసం చేసుకున్నారు. ఇండియా స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన ఈ పోటీలో భారతదేశంలోని 29 రాష్ట్రాలు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు 10 పతకాలను సాధించాయి. అందులో "7" పతకాలను మన నేత్రవిద్యాలయం విద్యార్థులు సాధించటం విశేషం.పతకాల విజేతలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ అభినందనలు తెలుపగా, శ్రీ చిన్నజీయర్ స్వామివారు తమ మంగళాశాసనములు కృపచేశారు.

# పెద్దమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి...

**– సిద్దిపేట ఏసిపి మధు**



సిద్ధిపేట పవర్: సిద్దిపేట జిల్లా హనుమాన్ నగర్ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మతల్లిని సిద్దిపేట ఏ సి పి మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎసిపి మధు టూ టౌన్ సిఐ ఉపేందర్లను పెద్దమ్మ దేవాలయం సభ్యులు సన్మానించారు ఈ సందర్భంగా ఎసిపి మద్దు మాట్లాడుతూ .....పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుర్భిక్షంగా ఉండాలని ,పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు జెట్టి తిరుపతి జట్టు రాజేష్ , బాలయ్య,యాట యాదగిరి యాట రాజేష్, , యమధర్మ రాజు మనోజ్ మహేష్ శ్రీనివాస్ రాకేష్ యాదగిరి, నర్సింగారావు, కొంతం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బీరప్ప కామరతి కళ్యాణం



సిద్ధిపేట రూరల్ మండలం రాఘవాపూర్ (ఇంద్రగూడెం) గ్రామంలో సోమవారం కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరతి కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మహిళలు ఉదయం స్వామి వారికి బోనాలు సమర్పించారు. వీరన్నలు బోనాల చుట్టు గావు పట్టడం. తేదీ 24.03.25 సోమవారం రోజున స్వామివారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ప్రతీఇంటా బంధుమిత్రులతో కళ్యాణ వేడకల సందర్భంగా కళకళలాడాయి. గ్రామం మొత్తంలో జన సందడి కనిపించింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కురుమ సంఘం కులస్తులు వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య గారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య మాట్లాడుతూ...బీరప్ప కామరతి కళ్యాణం బ్రహ్మాండంగా నిర్వహించిన ఇంద్రగూడెం కురుమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఆ బీరప్ప దేవుని ఆశీస్సులు మీ పాడి పంటలు మీ జీవనాధారమైన గొర్ల మందని చల్లగా చూడాలని కోరినట్టు తెలిపారు.

# రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి

**– ఎమ్మెల్సీ కవిత**



సిద్ధిపేట పవర్ ప్రతినిధి: కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు' అని వ్యాఖ్యానించారు.

# అభివృద్ధి, సంక్షేమం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తోనే సాధ్యం'



సిద్ధిపేట పవర్, చేర్యాల: పల్లెల అభివృద్ధి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో సాధ్యమవుతుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్ అన్నారు. మండలంలోని ఆకునూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.5 లక్షల వ్యయంతో చేపట్టే నిర్మాణ పనులను ఇవాళ ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాల బాలరాజుతో కలిసి ప్రారంభించారు.